క్లుప్తంగా

బీసీలందరూ ఏకం కావాలి

మిర్యాలగూడ టౌన్ : 42శాతం బీసీ రిజర్వేషన్లు అగ్రవర్ణాలు అడ్డుకోవడంతో వారి వైఖరీని దృష్టిపెట్టుకొని బీసీలందరూ ఏకం కావాలని బీసీ సంక్షేమ సంఘం ఉమ్మడి జిల్లా అధ్యక్షుడు పోగుల సైదులు గౌడ్ అన్నారు. గురువారం స్థానిక సంఘం కార్యాలయంలో నిర్వహించిన సమావేశంలో ఆయన మాట్లాడారు. జనాభా ప్రాతిపదికన బీసీలకు రావాల్సిన వాటానే అడిగామని, బీసీలకు 42శాతంపై అసెంబ్లీలో కూడా తీర్మాణం చేశారన్నారు. 5శాతం కూడా లేని అగ్రవర్ణాలు కోర్టులో బీసీ రిజర్వేషన్లు అడ్డుకోవడం సిగ్గు చేటన్నారు.

పిడుగుపాటుకు గేదె మృతి

త్రిపురారం : మండల వ్యాప్తంగా గ్రామాల్లో బుధవారం అర్ధరాత్రి ఈదురుగాలులో కూడిన భారీ వర్షం కురిసింది. మండలంలోని కంపాసాగర్ గ్రామ పంచాయతీ పరిధిలోని కొమటిగూడెం గ్రామ సమీపంలో పిడుగు పడింది. దీంతో రైతు గజ్జి అంజయ్య గురువారం గేదెల కొట్టం వద్దకు వెళ్లగా గేదె మృతి చెంది ఉంది. రాత్రి ఉరుములతో కూడిన వర్షం రావడంతో పిడుగు పాటుకు గేదె మృతి చెందినట్లు రైతు పేర్కొన్నాడు. మృతి చెందిన గేదె విలువ సుమారు రూ. 95వేలు ఉంటుందని ప్రభుత్వం ఆదుకోవాలని బాధిత రైతు కోరాడు.

బంద్‌కు అందరూ సహకరించాలి

మిర్యాలగూడ టౌన్ : 42శాతం రిజర్వేషన్ జీఓపై హైకోర్టు స్టే విధించడంతో శుక్రవారం చేపట్టే మిర్యాలగూడ పట్టణ బంద్‌కు అన్ని వర్గాల వారు సహకరించాలని బీసీ సంఘాల నేతలు ఒక ప్రకటనలో పిలుపునిచ్చారు. ఈ బంద్‌కు అన్నీ వర్గాల ప్రజలు, అన్ని రాజకీయ పార్టీల నాయకులు సంపూర్ణ మద్దతు ఇచ్చి బంద్‌కు సహకరించాలని కోరారు.

ఉపాధ్యాయుడిపై చర్యలు తీసుకోవాలి

తిరుమలగిరి(నాగార్జునసాగర్) : విద్యాశాఖ ఆదేశాలను పాటించని ఉపాధ్యాయుడిపై చర్యలు తీసుకోవాలని టీఎస్‌యూటీఎఫ్ మండల అధ్యక్షుడు ఎరనాగుల సైదులు డిమాండ్ చేశారు. గురువారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ పదోన్నతుల తరువాత ఖాళీ అయిన స్థానాలను అదనపు ఉపాధ్యాయులతో సర్దుబాటు చేయాలనే ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు ఎంఈఓ సర్దుబాటు చేస్తే ఆ ఉపాధ్యాయుడు ఆ ఆదేశాలను ఉల్లంగించడం సరికాదన్నారు. మండల విద్యాధికారి తక్షణమే స్పందించి విద్యాశాఖ అధికారుల ఆదేశాలను పాటించని ఉపాధ్యాయుడిపై శాఖ పరమైన చర్యలు తీసుకోవాలని ఆయన డిమాండ్ చేశారు. సమావేశంలో సంఘం నాయకులు వినయ్ కుమార్‌రెడ్డి, అంజిబాబు, అమరయ్య, రాజేష్, శైలజ తదితరులు ఉన్నారు.

హైకోర్టు స్టే ఇవ్వడం బాధాకరం

మిర్యాలగూడ టౌన్ : బీసీ రిజర్వేషన్లపై హైకోర్టు స్టే ఇవ్వడం బాధాకరంగా ఉందని బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర కార్యదర్శి జాజుల లింగం గౌడ్ గురువారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు.స్థానిక సంస్థల్లో బీసీలకు 42శాతం రిజర్వేషన్లు అమలు చేస్తూ కాంగ్రెస్ ప్రభుత్వం జీఓ నంబరు 9ని తీసుకవచ్చిందని, కొంత మంది ప్రభుత్వం తీసుకవచ్చిన జీఓపై రిజర్వేషన్లు వ్యతిరేకులైన రెడ్డి జాగృతి సంస్థకు సంబంధించిన ఆగ్రవర్ణాలు బీసీల న్యాయమైన డిమాండ్లను జీర్ణించుకోలేక కోర్టులో పిటిషన్ వేశారని తెలిపారు.

రాష్ట్ర మహాసభలను విజయవంతం చేయాలి

మిర్యాలగూడ అర్బన్ : ఈ నెల 14, 15 తేదీల్లో నిర్వహించే తెలంగాణ మున్సిపల్ వర్కర్స్ అండ్ ఎంప్లాయిస్ యూనియన్ రాష్ట్ర మహాసభలను విజయవంతం చేయాలని సీఐటీయూ జిల్లా సహాయ కార్యదర్శి మల్లు గౌతంరెడ్డి పిలుపునిచ్చారు. గురువారం స్థానిక సీపీఎం కార్యాలయంలో రాష్ట్ర మహాసభల పోస్టర్‌ను ఆవిష్కరించిన అనంతరం ఆయన మాట్లాడారు. రంగారెడ్డి జిల్లా తుర్కయంజల్ లో నిరవహిస్తున్న మహాసభలకు కార్మికులు భారీగా తరలి రావాలని కోరారు. ఈ కార్యక్రమంలో నాయకులు తిరుపతి రామ్మూర్తి, సిహెచ్.వెంకన్న, మోహన్, వీరయ్య, లక్ష్మీనారాయణ, బావండ్ల పాండు, పాపిరెడ్డి, బంటు రామారావు తదితరులు పాల్గొన్నారు.

బడుగు, బలహీన వర్గాల ఆశాజ్యోతి కాన్షీరాం

దేవరకొండ : బడుగు, బలహీన వర్గాల ఆశాజ్యోతి కాన్షీరాం అని అంబేద్కర్ యువజన సంఘం దేవరకొండ నియోజకవర్గ ఇన్‌చార్జ్ ఎర్ర ఆంజనేయులు అన్నారు. గురువారం దేవరకొండ పట్టణంలో కాన్షీరాం వర్ధంతిని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా కాన్షీరాం చిత్రపటానికి ఆయన పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో అనిల్‌కమార్ ,ముత్తయ్య, కృష్ణ, తదితరులున్నారు.

విద్యార్థినికి సన్మానం

మిర్యాలగూడ : పట్టణంలోని లోటస్ హైస్కూల్‌లో పదో తరగతి విద్యనభ్యసించిన వెంపటి సాయిసహస్ర అనే విద్యార్థిని నీట్‌లో రాష్ట్రస్థాయిలో 1711వ ర్యాంక్ సాధించి మెడిసిన్ సీటు దక్కించుకుంది. దీంతో ఆ పాఠశాల చైర్మన్ బి.వరప్రసాద్ ఆ విద్యార్థిని అభినందించి శాలువాతో సన్మానించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఇన్‌చార్జి వెంకన్న, అధ్యాపకులు శ్రీనివాస్‌రెడ్డి, పవన్‌కుమార్, నాగుల్‌మీరా, వెంకన్న, అజీముద్దీన్, సురేష్, శ్రీనివాస్, జావెద్, లతీఫ్, సతీష్, సరిత, ఉన్నారు.

కంకర పరిచారు.. బీటీ మరిచారు

- ఇబ్బందులు పడుతున్న వాహనదారులు
- ఎనిమిది నెలలుగా ఇదే పరిస్థితి
- పనులు ప్రారంభించాలని కోరుతున్న ప్రజలు


కంకర వేసి వదిలేసిన కొత్తబావి రోడ్డు


దుమ్ముతో ఇబ్బందులు పడుతున్న ప్రయాణికులు

కొండమల్లేపల్లి : మండల పరిధిలోని కొత్తబావి రోడ్డులోని నాంపల్లి, చండూరు, మునుగోడు మండలాలకు వెళ్లే రోడ్డు మార్గం కంకర తేలి ఉండడంతో అటువైపు వెళ్లే ప్రయాణికులు, వాహనదారులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. అయితే ఈ రోడ్డు మార్గం హైదరాబాద్ రోడ్డులోని పెట్రోల్ బంక్ నుంచి కొత్తబావి గ్రామం మీదుగా జానిగాని తండా ఎక్స్ రోడ్డు వరకు కొండమల్లేపల్లి మండల పరిధిలోకి వస్తుంది. సుమారు 3 కిలోమీటర్ల మేర ఈ రోడ్డు మార్గం కంకర తేలి గుంతలమయంగా ఉంది. గతంలో ఈ రోడ్డు మార్గం గుంతలుగా ఉండడంతో ఇటీవల కాలంలో రోడ్డు మంజూరు అయ్యిందని గుంతలను తవ్వి అదే కంకరను రోడ్డు వెడల్పుగా పోసి వదిలేశారు. ఇప్పుడు ప్రయాణికులు ఈ కంకర రోడ్డుపై వెళ్లడానికి తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. ఎనిమిది నెలలుగా ఇదే పరిస్థితి ఉండడంతో ప్రజలు, వాహనదారులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. ఇలా రోడ్డుపై కంకర పోసి మూడు నెలలు కావస్తుంది. దీని వల్ల రోడ్డు ప్రమాదాలు చోటు చేసుకోవడంతో పాటు ప్రాణాలు పోయే పరిస్థితి ఏర్పడింది. ఈ మార్గం గుండా ఎక్కువగా ట్రాక్టర్లు, ఆటోలు, రైతుల వాహనాలు నిత్యం తిరుగుతుంటాయి. ముఖ్యంగా ఆదివారం రోజు కొండమల్లేపల్లిలో నిర్వహించే పశువుల సంతకు ఈ మార్గం గుండా మునుగోడు, చండూరు, నాంపల్లి ప్రాంతాల నుంచి మేకలు, ఆవులను పలు వాహనాల్లో తీసుకు వస్తారు. కాని ఇలా కంకర తేలిన రోడ్డు మార్గంపై ప్రయాణం చేయడం నరకప్రాయంగా ఉందని ప్రయాణికులు వాపోతున్నారు. ఇక కొత్తబావి గ్రామప్రజలైతే నిత్యం ఇదే మార్గం గుండా వెళ్లడం వల్ల ద్విచక్ర వాహనాలు, ఆటోలు ప్రమాదాల బారిన పడుతున్నాయి. ఇప్పటికి లెక్కపెట్టలేనన్ని ప్రమాద ఘటనలు జరిగాయని గ్రామస్తులు అంటున్నారు. అయితే ఇటీవల ఈ రోడ్డు మార్గం మంజూరు కావడంతో గుంతలుగా ఉన్న రోడ్డును తవ్వి అదే కంకరను రోడ్డుపై పోసి వదిలేయడంతో ప్రయాణం చేసే వాహనదారులకు నరకప్రాయంగా ఉందని పలువురు పేర్కొంటున్నారు. మొత్తానికి ఈ రోడ్డుకు మోక్షం ఎప్పుడు వస్తుందోనని ఆయా గ్రామాల ప్రజలు ఎదురు చూస్తున్నారు.

డబుల్ లేయర్‌కు ప్రతిపాదనలు పంపాం

కొండమల్లేపల్లి పట్టణ కేంద్రం గుండా వెళ్లే హైదరబాద్–నాగార్జునసాగర్‌కు వెళ్లే రోడ్డు మార్గానికి ఆనుకొని ఉన్న కొత్తబావి ఎక్స్ రోడ్డు నుంచి నాంపల్లి మండం సుంకిశాల వరకు 6 కిలోమీటర్ల వరకు రూ.12కోట్లతో ఈ రోడ్డు మార్గానికి నిధులు మంజూరు అయ్యాయి. గతంలో సింగిల్ లేయర్‌కు అనుమతులు ఉన్నాయి. డబుల్ లేయర్ కోసం ప్రతిపాదనలు పంపగా అనుమతులు వచ్చాయి. త్వరలోనే పనులు ప్రారంభిస్తాం. గతంలో ఈ రోడ్డు మార్గం మొత్తం గుంతలమయంగా ఉండడంతో రోడ్డును తవ్వి అదే కంకరను రోడ్డుపై పరిచారు. అప్పటి వరకు మట్టిని పోయిస్తాం. కొత్తబావి గ్రామం మీదుగా వెళ్లే ఈ మార్గం కొండమల్లేపల్లి మండలానికి దాదాపు కీలోమీటర్లు పరిధి ఉంటుంది. సుమారుగా రూ.6కోట్ల నిధులు కొండమల్లేపల్లి మండల ఈ రోడ్డు మార్గానికి కేటాయించారు. త్వరలో పనులను ప్రారంభం కానున్నాయి.

– శ్రీనివాస్‌రెడ్డి, ఆర్‌అండ్‌బీ ఏఈ, చండూర్ మండలం

అభ్యర్థుల గెలుపునకు కృషిచేయాలి

- మాజీ ఎమ్మెల్యే రవీంద్రకుమార్


సమావేశంలో మాట్లాడుతున్న రవీంద్రకుమార్

దేవరకొండ : సర్పంచ్, ఎంపీటీసీ ఎన్నికల్లో బీఆర్ఎస్ అభ్యర్థుల గెలుపునకు పార్టీ శ్రేణులు కృషిచేయాలని దేవరకొండ మాజీ ఎమ్మెల్యే, బీఆర్‌ఎస్ జిల్లా అధ్యక్షుడు రమావత్ రవీంద్రకుమార్ పిలుపునిచ్చారు. గురువారం దేవరకొండ పట్టణంలో నిర్వహించిన నియోజకవర్గ ముఖ్య కార్యకర్తల సమావేశంలో ఆయన మాట్లాడారు. స్థానిక సంస్థల ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీకి ప్రజలు కర్రు కాల్చివాత పెడతారన్నారు. కాంగ్రెస్ పార్టీ ఆరు గ్యారంటీలు, 420హామీలు ఇచ్చి సీఎం రేవంత్‌రెడ్డి అన్ని వర్గాల ప్రజలను మోసం చేశారని ఆయన ఆరోపించారు. ఏడాదిలో రెండు లక్షల ఉద్యోగాల మాట నీటిమూటలయ్యాయన్నారు. ఈ సమావేశంలో నాయకులు వడ్త్య రమేశ్‌నాయక్, నేనావత్ కిషన్‌నాయక్, కేతావత్ బీల్యానాయక్, వల్లపురెడ్డి, వెంకట్‌రెడ్డి, ప్రవీణ్‌రెడ్డి, ఆయా మండలాల నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

సీసీ రోడ్డుగా మార్చాలని వినతి


వైటీపీఎస్ చీఫ్ ఇంజనీర్ రమేష్‌బాబుకు వినతిపత్రం అందజేస్తున్న నాయకులు

మిర్యాలగూడ : దామరచర్ల మండలంలోని తాళ్ల వీరప్పగూడెం నుంచి వీర్లపాలెం వరకు ఉన్న ఆర్ అండ్‌బీ రోడ్డు పూర్తిగా గుంతల మయంగా మారడంతో కార్మికులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని పలువురు కార్మిక సంఘాల నాయకులు ఆవేదన వ్యక్తం చేశారు. గురువారం కార్మిక సంఘాల నాయకులు, అసోసియేషన్ నాయకులు, ఉద్యోగులు వైటీపీఎస్ చీఫ్ ఇంజనీర్ వి.రమేష్‌బాబును కలిసి వినతిపత్రం అందజేసి మాట్లాడారు. ఆర్అండ్‌బీ రోడ్డు పూర్తిగా గుంతల మయంగా మారడంతో వైటీపీఎస్‌లో విధులు నిర్వహిస్తున్న ఉద్యోగులు తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారని తెలిపారు. ద్విచక్ర వాహనాలు, కార్లు మరమ్మతులకు గురవుతున్నాయని, రోడ్డు ప్రమాదాలు జరుగుతున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. వెంటనే తాళ్లవీరప్పగూడెం నుంచి వీర్లపాలెం వరకు ఉన్న ఆర్అండ్‌బీ రోడ్డును సీసీ రోడ్డుగా మార్చి ఇబ్బందులు తొలగించాలని కోరారు. వినతిపత్రం అందించిన వారిలో పలు కార్మిక సంఘాల నాయకులు పాల్గొన్నారు.

రైతులకు యూరియా కష్టాలు


త్రిపురారం : పీఏసీఎస్ గేటు దూకుతున్న రైతు


నిడమనూరు : మార్కెట్ వద్ద నగదు చెల్లింపు కోసం బారులుదీరిన రైతులు

త్రిపురారం : మండల వ్యాప్తంగా గ్రామాల్లోని రైతులకు యూరియా కోసం తిప్పలు తప్పడంలేదు. గురువారం త్రిపురారం పీఏసీఎస్ కేంద్రానికి యూరియా వచ్చిందని తెలుసుకున్న రైతులు భారీగా తరలి వచ్చారు. దీంతో పీఏసీఎస్ నిర్వాహకులు మేయిన్ గేటు మూసి వేయడంతో కొందరు రైతులు గేటు ముందు వరుసలో నిలబడ్డారు. కొందరు రైతులు పీఏసీఎస్ గేటు దూకి వెళ్లారు. నిర్వాహకులు పోలీసుల సమక్ష్యంలో యూరియా పంపిణీ చేశారు. యూరియా సక్రమంగా అందేవిధంగా అధికారులు చర్యలు తీసుకోవాలని మండల రైతులు కోరుతున్నారు.

నిడమనూరు: వానకాలం సీజన్ ముగింపు దశలో ఉన్న యూరియా ఇబ్బందులు రైతులకు తప్పడం లేదు. గురువారం నిడమనూరు సహకార సంఘానికి 20టన్నులు, వెనిగండ్ల సహకార సంఘానికి 20టన్నుల యూరియా వచ్చింది. దీంతో నిడమనూరు వ్యవసాయ కార్యాలయం వద్ద అధికారుల కూపన్ పొందిన అనంతరం, మరో కౌంటర్‌లో నగదు చెల్లించి రశీదు పొంది కిలోమీటరు దూరంలో ఉన్న సహకార సంఘం గోదాము వద్ద యూరియా పొందారు. అలాగే బొకమంతలపహాడ్, ముకుందాపురం, నారమ్మగూడెం, తుమ్మడంలోని ప్రైవేట్ ఎరువుల దుకాణాల్లో యూరియా వచ్చింది. యూరియా రాకపై వ్యవసాయాధికారులకు ఎంటువంటి సమాచారం ఉండటంలేదు. దీంతో అధికారుల పర్యవేక్షణ లేకుండా యూరియాను ప్రైవేటు దుకాణాదారులు ఇష్టానుసారంగా అధిక ధరలకు విక్రయిస్తున్నారని ఆరోపిస్తున్నారు.

రాష్ట్ర స్థాయి బాక్సింగ్ పోటీలకు ఎంపిక


విద్యార్థిని అభినందిస్తున్న ప్రిన్సిపాల్ జయరాజన్

మిర్యాలగూడ : ఇండోర్ స్టేడియంలో ఈనెల 6న నిర్వహించిన అండర్ –17 బాక్సింగ్ జిల్లా స్థాయి స్కూల్ గేమ్స్ పోటీల్లో మిర్యాలగూడ పట్టణంలోని లిటిల్ ఫ్లవర్ స్కూల్ విద్యార్థి నవదీప్ రాష్ట్ర స్థాయి పోటీలకు ఎంపికైనట్లు పాఠశాల ప్రిన్సిపాల్ కెకె. జయరాజన్ తెలిపారు. గురువారం ప్రతిభ చాటిన నవదీప్‌ను పాఠశాలలో ఆయన అభినందించి మాట్లాడారు. నవదీప్ భవిష్యత్‌లో ఉన్నత శిఖరాలను అధిరోహించాలని, మరెన్నో విజయాలు సాధించాలన్నారు. తమ పాఠశాలలో చదువుతోపాటు క్రీడలకు సమాన ప్రాధాన్యత ఇస్తూ శిక్షణ గల పీఈటీల ఆధ్వర్యంలో తగిన శిక్షణ ఇప్పిస్తూ విద్యార్థులను ఉన్నత స్థాయి పోటీలకు పంపినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో పాఠశాల డైరెక్టర్ జిన్సీ జయరాజన్, హెచ్‌ఎం సుజయ్‌కుమార్, పీఈటీలు నీలం రమేష్, ఎం.శివశంకర్, సిబ్బంది పాల్గొన్నారు.

అక్రమ డిప్యుటేషన్లను రద్దు చేయాలి



విద్యార్థులతో కలిసి మాట్లాడుతున్న ఆకారపు నరేశ్

త్రిపురారం : నిబంధనలకు విరుద్ధంగా ఉన్న హాస్టల్ వర్కర్ల అక్రమ డిప్యుటేషన్లను అధికారులు గుర్తించి రద్దు చేసి విద్యార్థులకు భోజన వసతిలో ఎలాంటి ఇబ్బందులు లేకుండా చర్యలు తీసుకోవాలని భారత విద్యార్థి ఫెడరేష్(ఎస్ఎఫ్ఐ) జిల్లా అధ్యక్షుడు ఆకారపు నరేష్ డిమాండ్ చేశారు. గురువారం ఎస్ఎఫ్ఐ సాగర్ డివిజన్ కమిటీ ఆధ్వర్యలో త్రిపురారం మండల కేంద్రంలోని ఎస్సీ బాలుర హాస్టల్‌ను సందర్శించి విద్యార్థులో ముచ్చటించి విద్యార్థులు ఎదుర్కొంటున్న సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఆకారపు నరేష్ మాట్లాడుతూ.. త్రిపురారం ఎస్సీ బాలుర హస్టల్‌లో 65 మంది విద్యార్థులు వసతి పొందుతుండగా నిబంధనలకు విరుద్దంగా రెగ్యులర్ వర్కర్ మిర్యాలగూడకు డిప్యుటేషన్‌పై వెళ్లడం దారుణమన్నారు. హాస్టల్‌లో పనిచేస్తున్న అవుట్ సోర్సింగ్ వర్కర్లకు ఆరోగ్యం సరిగా లేకపోవడంతో విద్యార్థులు భోజన వసతికి ఇబ్బందులు పడుతున్నారని తెలిపారు. ఎస్‌సీడీడీ, జిల్లా కలెక్టర్ అనుమతి లేకుండా రెగ్యుల్ హాస్టల్ వర్కర్లను ఎలా డిప్యూటేషన్‌పై పంపుతారని ప్రశ్నించారు. ఎస్సీ హాస్టల్ విద్యార్థుల ఇబ్బందులును అధికారులు దృష్టిలో ఉంచుకొని రెగ్యులర్ వర్కర్ల డిప్యుటేషన్ రద్దు చేయాలని కోరారు. జిల్లా వ్యాప్తంగా విద్యార్థులు ఎదుర్కొంటున్న సమస్యల పరిష్కారానికి ఎస్ఎఫ్ఐ పోరాటం చేస్తుందన్నారు. కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ సాగర్ డివిజన్ కార్యదర్శి కోరె రమేష్, విద్యార్థులు జగన్, పవన్, మహేష్, కోటేష్ తదితరులు పాల్గొన్నారు.

భారీ వర్షం.. పొంగిన వాగులు, చెరువులు


చింతపల్లితండా–తుంగతుర్తి రహదారి వంతెనపై నుంచి ప్రవహిస్తున్న వరద నీరు

పెద్దవూర : మండలంలో బుధవారం రాత్రి కురిసిన భారీ వర్షానికి వాగులు, చెరువులు పొంగి పొర్లుతున్నాయి. పత్తి, మిరప చేలలో వర్షం నీరు నిలిచిపోయాయి. దీంతో పత్తి తడిసి ముద్దయ్యాయి. మిరప మొలకలు నీరు చిప్పుపట్టే పరిస్థితి నెలకొంది. మండలంలోని పలు చెరువులు అలుగులు పోస్తున్నాయి. చింతపల్లితండా–తుంగతుర్తి రోడ్డుపై చింతపల్లితండా సమీపంలోని వాగు పొంగి పొర్లడంతో వంతెనపై నుంచి వరద నీరు ప్రవహించింది. దీంతో రాకపోకలు నిలిచిపోయాయి.

ఆహారంలో నూనె, చక్కెర తగ్గించుకోవాలి


మిర్యాలగూడ టౌన్ : మాట్లాడుతున్న సూపర్‌వైజర్ నాగమణి


మాడుగులపల్లి : విద్యార్థినులకు అవగాహన కల్పిస్తున్న సీడీపీఓ చంద్రకళ


కొండమల్లేపల్లి(చింతపల్లి) : సదస్సులో మాట్లాడుతున్న సీడీపీఓ

మిర్యాలగూడ టౌన్ : తినే ఆహారంలో నూనె, చక్కెర వినియోగం తగ్గించుకోవాలని ఐసీడీఎస్ సూపర్‌వైజర్ కె. నాగమణి అన్నారు. గురువారం ఇస్లాంపుర సెక్టార్ పరిధిలోని హౌసింగ్ బోర్డు 2, 3విద్యానగర్ –1, సుభాష్‌నగర్ –2 అంగన్‌వాడీ కేంద్రాల్లో పోషణ మాసం కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఐసీడీఎస్ సూపర్‌వైజర్ కె. నాగమణి పిల్లలు, గర్భిణులు, బాలింతలతో ప్రతిజ్ఞ చేయించారు. అనంతరం ఆమె మాట్లాడారు. ఈ కార్యక్రమంలో అంగన్‌వాడీ టీచర్లు సీహెచ్ నర్మద, ఏ. చిన్నమ్మ, పి. లత, హెల్పర్లు డి. చంద్రకళ, ఏ. మంగమ్మ, కె. విజయలక్ష్మి, ఆశా వర్కర్ రజితతో పాటు కిశోరబాలికలు, పిల్లల తల్లిదండ్రులు, గర్భిణు1లు, బాలింతలు, చిన్నారులు తదితరులున్నారు.

చిరుధాన్యాలపై అవగాహన

సీతారంపురం సెక్టార్ పరిధిలోని నందిపాడు అంగన్‌వాడీ కేంద్రంలో గురువారం పోషణమాసం కార్యక్రమంలో భాగంగా చిరుధాన్యాల ఆవశ్యకతపై ఐసీడీఎస్ సూపర్‌వైజర్ సీహెచ్ పద్మ అవగాహన కల్పించారు. పరిసరాల వ్యక్తిగత శుభ్రత, తాగునీరు, ప్లాస్టిక్ తదితర అంశాలపై వివరించారు. ఈ కార్యక్రమంలో అంగన్‌వాడీ టీచర్లు జి. సునిత, ఎం. నాగమణి, ఎ. మంగమ్మ, హెల్పరు కవిత, ఆశావర్కర్లతో పాటు కిశోర బాలికలు, పాల్గొన్నారు.

పోషకాహారంతో రక్తహీనతను జయించొచ్చు

మాడుగులపల్లి : విద్యార్థులు ప్రతినిత్యం పోషకాహారం తీసుకున్నట్లయితే రక్తహీనతను జయించొచ్చని సీడీపీఓ చంద్రకళ అన్నారు. గురువారం కుక్కడం కేజీబీవీని ఆమె సందర్శించి విద్యార్థినులకు రక్తహీనతపై అవగాహన కల్పించారు. విద్యార్థినులు ప్రతి రోజు తాము తీసుకునే ఆహారంలో విటమిన్లు, మినరల్స్ వంటి పోషకాలు కలిగిన ఆహారాన్ని తప్పక తీసుకొని ఆరోగ్యంగా ఉండాలని సూచించారు. ఈ కార్యక్రమంలో సూపర్‌వైజర్లు నాగమణి, లక్ష్మీ, కేజీబీవీ ఎస్ఓ వసంత, కేజీబీవీ ఉపాధ్యాయులు, ఎంఎల్‌హెచ్‌పీ జ్యోతి, ఏఎన్‌ఎం ఝాన్సీ, అంగన్‌వాడీ టీచర్లు ఊర్మిళ, జానకి, తిరుపతమ్మ, రజిత, సుశీల, మరియమ్మ, ఆశాలు, కిశోర బాలికలు పాల్గొన్నారు.

ప్రతి ఒక్కరూ పోషకాహారం తీసుకోవాలి

కొండమల్లేపల్లి(చింతపల్లి): ప్రతి ఒక్కరూ పోషక విలువలు ఉన్న ఆహారాన్ని తీసుకోవాలని చింతపల్లి మండల సీడీపీఓ సక్కుబాయి అన్నారు. పోషణపక్షంలో భాగంగా చింతపల్లి మండలంలోని వెంకటేశ్వర నగర్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో విద్యార్థినులతో ఏర్పాటు చేసిన సమావేశంలో పోషకాహారంపై అవగాహన కల్పించి మాట్లాడారు. ఈ కార్యక్రమంలో పాఠశాల హెచ్.ఎం కృష్ణవేణి, అంగన్‌వాడీ టీచర్లు స్వప్న, ప్రభావతి, పారిజాత, లీలావతి, యాదమ్మ తదితరులు పాల్గొన్నారు.

పోషక ఆహారంతో సంపూర్ణ ఆరోగ్యం

చందంపేట : గర్భిణులు, బాలింతలు సంపూర్ణ పోషక ఆహారం తీసుకోవాలని ఐసీడీఎస్ సూపరివైజర్ శోభ అన్నారు. నేరెడుగొమ్ము మండలంలోని పెద్దమునిగల్ సెక్టార్ పరిధిలోని అంగన్‌వాడీ కేంద్రంలో గురువారం నిర్వహించిన పోషణ మాస ఉత్సవంలో ఆమె పాల్గొని మాట్లాడారు. ఈ కార్యక్రమంలో వెల్ బేబి షో పోటీలు నిర్వహించి విజేతలకు బహుమతులు ప్రదానం చేశారు. అంతకు ముందు మహిళలు, గర్భిణులతో ప్రతిజ్ఞ చేయించారు. ఈ కార్యక్రమంలో అంగన్‌వాడి టీచర్లు అరుణ, భాగ్యమ్మ, సువార్త, సరిత, లక్ష్మీ, గర్భిణులు , బాలింతలు తదితరులు పాల్గొన్నారు.

శాంతన్‌కుమార్‌రెడ్డికి మాజీ మంత్రి అభినందన


శాంతన్ కుమార్‌రెడ్డిని అభినందిస్తున్న మాజీ మంత్రి జానారెడ్డి

హాలియా : గ్రూపు–1లో సత్తా చాటి డీఎస్పీ ఉద్యోగం సాధించిన అనుముల మండలంలోని రామడుగు గ్రామానికి చెందిన బుసిరెడ్డి శాంతన్ కుమార్‌రెడ్డిని మాజీ మంత్రి కుందూరు జానారెడ్డి అభినందించారు. శాంతన్‌కుమార్‌రెడ్డి తండ్రి బుసిరెడ్డి రవీందర్‌రెడ్డి ఏసీపీగా స్పెషల్ బ్రాంచ్ రాచకొండ కమిషన్‌రేట్‌లో విధులు నిర్వహిస్తున్నాడు. గురువారం ఏసీపీ బుసిరెడ్డి రవీందర్‌రెడ్డి డీఎస్పీగా ఎంపికైన తన కుమారుడు శాంతన్‌కుమార్‌తో కలిసి హైదరాబాద్‌లో మాజీ మంత్రి జానారెడ్డిని మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా జానారెడ్డి డీఎస్పీగా ఉద్యోగం పొందిన శాంతన్‌కుమార్‌రెడ్డికి పుష్పగుచ్ఛం అందించి శుభాకాంక్షలు తెలిపారు.

ప్రభుత్వ దిష్టిబొమ్మ దహనం


ప్రభుత్వ దిష్టిబొమ్మను దహనం చేస్తున్న బీసీ యువజన సంఘం నాయకులు

మిర్యాలగూడ టౌన్ : బీసీలకు 42శాతం రిజర్వేషన్ అమలు చేయడంలో ప్రభుత్వ వైఖరీని నిరసిస్తూ ప్రభుత్వ దిష్టిబొమ్మను గురువారం రాత్రి స్థానిక రాజీవ్ చౌక్ వద్ద బీసీ యువజన సంఘం ఆధ్వర్యంలో దహనం చేశారు. అనంతరం ప్రభుత్వానికి వ్యతిరేకంగా నినాదాలు చేశారు. ముందుకు బీసీ యువజన సంఘం నాయకులు భారీ ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా బీసీ యువజన సంఘం రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ తిరుమలగిరి అశోక్ మాట్లాడారు. ఈ కార్యక్రమంలో బీసీ యువజన సంఘం నాయకులు జక్కా నాగేశ్వర్‌రావు, రాంబాబు, సైదులు, గంగాధర్, రామకృష్ణ, ఉపేందర్, నవీన్ తదితరులున్నారు.

మద్యం దుకాణాల్లో 20శాతం రిజర్వేషన్ కల్పించాలి


ఆత్మీయ సమ్మేళనంలో అభివాదం చేస్తున్న గౌడ సంఘం నేతలు

హాలియా : రాష్ట్ర ప్రభుత్వం గౌడ సామాజిక వర్గాలకు మద్యం దుకాణాల్లో కల్పించిన 15శాతం రిజర్వేషన్లను 20శాతానికి పెంచాలని మిర్యాలగూడ డివిజన్ గౌడ సంఘం అధ్యక్షుడు గుండు శ్రీరాములు గౌడ్, సాగర్ నియోజకవర్గగౌడ సంఘం సీనియర్ నాయకులు కాకునూరి నారాయణ గౌడ్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. గురువారం హాలియా పట్టణంలోని లక్ష్మీనరసింహ ఫంక్షన్ హాల్ లో నిర్వహించిన సాగర్ నియోజకవర్గ గౌడ సంఘం ఆత్మీయ సమ్మేళనంలో వారు పాల్గొని మాట్లాడారు. సాగర్ నియోజకవర్గంలో రానున్న రోజుల్లో చలకుర్తి మాజీ శాసన సభ్యులు నిమ్మల రాములు గౌడ్, బహుజన రాజ్యాధికారం కోసం పాటు పడిన శ్రీ సర్వాయి పాపన్న గౌడ్ విగ్రహాలను ఏర్పాటు చేసేందుకు గౌడ సంఘం కృషి చేయనున్నట్లు తెలిపారు. సాగర్ నియోజకవర్గంలో గౌడ కులస్తులకు కేటాయించిన రెండు మద్యం దుకాణాల్లో బినామీలకు ఎలాంటి అవకాశం ఇవ్వకుండా గౌడ్స్ మాత్రమే టెండర్లు వేయాలని సమావేశంలో నిర్ణయించారు. ఈ కార్యక్రమంలో గౌడ సంఘం నాయకులు రఘు గౌడ్, రమేష్ గౌడ్, కాట్నం యాదగిరి గౌడ్, మల్లేష్ గౌడ్, పోలగాని నరసింహ గౌడ్, పోషం శ్రీనివాస్ గౌడ్, పోలగాని సైదులు గౌడ్, రావుల వెంకటేశ్వర్లు గౌడ్, వేణు గౌడ్ ఉన్నారు.

కుష్టువ్యాధిపై అవగాహన

మిర్యాలగూడ అర్బన్: కుష్టువ్యాధిపై ప్రతి ఒక్కరూ అవగాహన కలిగి ఉండాలని డిప్యూటీ డీఎంహెచ్ఓ గీతావాణి అన్నారు. గురువారం స్థానిక డిప్యూటీ డీఎంహెచ్ఓ కార్యాలయంలో సీహెచ్ఓ, ఎంపీహెచ్ఓ, పీహెచ్ఎన్, ఎంపీహెచ్ఎస్, ఎంపీహెచ్ఏలకు ఏర్పాటు చేసిన అవగాహన కార్యక్రమంలో ఆమె మాట్లాడారు. కుష్టు వ్యాధి నివారణకు ప్రభుత్వం పటిష్ట చర్యలు తీసుకుంటుందన్నారు. వైద్య సిబ్బంది క్షేత్రస్థాయిలో కుష్టు వ్యాధి గ్రస్తులను గుర్తించి సకాలంలో మందులు అందించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో పీఎంఓ భగవాన్‌నాయక్, వైద్య సిబ్బంది శోభ, సీహెచ్ఓలు మోతీలాల్, వాసుదేవ రెడ్డి, ప్రభాకర్, రషీద్, తదితరులు పాల్గొన్నారు.

విద్యార్థులు ఉన్నత లక్ష్యాలను ఎంచుకోవాలి

పెద్దవూర : పాఠశాల దశలోనే విద్యార్థులు ఉన్నత లక్ష్యాలను ఎంచుకొని సాధనకు నిరంతరం కృషి చేయాలని మండల విద్యాధికారి తరి రాములు అన్నారు. గురువారం మండల కేంద్రంలోని ప్రభుత్వ గిరిజన సంక్షేమ గిరిజన ఆశ్రమ పాఠశాలను ఆయన తనిఖీ చేశారు. ఈ సందర్భంగా పాఠశాలలోని విద్యార్థులు, ఉపాధ్యాయుల హాజరు పట్టికలను, హాస్టల్ పరిసరాలను పరిశీలించి మాట్లాడారు. విద్యార్థులు చెడు అలవాట్లకు దూరంగా ఉండాలని, మంచిగా చదివి తల్లిదండ్రుల ఆశయాలను నెరవేర్చాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల హెచ్‌ఎం ధీరావత్ బాలోజీ, ఉపాధ్యాయులు రాంరెడ్డి, రామయ్య, పాల్గొన్నారు.

బాధిత కుటుంబానికి పరామర్శ


మృతదేహం వద్ద నివాళులర్పిస్తున్న మాజీ ఎమ్మెల్యే భగత్

హాలియా : అనుముల మండలంలోని పాలెం గ్రామానికి చెందిన బీఆర్ఎస్ పార్టీ యువ నాయకులు కాట్నం సతీష్ గౌడ్ మృతి చెందాడు. గురువారం సాగర్ మాజీ ఎమ్మెల్యే భగత్ గురువారం పాలెం గ్రామంలో బాధిత నివాసానికి వెళ్లి కుటుంబ సభ్యులను పరామర్శించారు. అనంతరం భగత్ సతీశ్‌గౌడ్ మృతదేహాన్ని సందర్శించి పూలమాల వేసి నివాళులర్పించారు. పరామర్శించిన వారిలో పార్టీ అనుముల మండల అధ్యక్షుడు కురాకుల వెంకటేశ్వర్లు, నాయకులు రాంబాబు, కాట్నం నాగరాజు గౌడ్, బిళ్లకంటి శ్రీనివాస్, జక్కల శ్రీనివాస్, పగిళ్ళ వెంకన్న, కాట్నం సైదులు, గౌరు సాయి, కాట్నం నాగరాజు గౌడ్, మామిడి శంకర్, కత్తుల సోమయ్య, బ్రహ్మచారి, చింతకాయల సాయి తదితరులు ఉన్నారు.